ప్రజాస్వరం
PRAJASWARAM తెలుగు దినపత్రిక
Bullet Edition
శనివారం 10 జనవరి 2026 www.prajaswaramdailly.com 2 PM

# రామాయపల్లి వంతెన ప్రారంభం ఎప్పుడో?



## ఇబ్బందులు పడుతున్న వాహనదారులు

**తూప్రాన్ జనవరి 10 ప్రజాస్వరం పూర్ణ రాజు గౌడ్ ప్రతినిధి** మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం రామాయపల్లి వంతెన ప్రారంభం కాకపోవడంతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు 44వ జాతీయ రహదారి పై కోట్ల రూపాయలతో నిర్మించిన రామయపల్లి ఫ్లైఓవర్ వంతెన పనులు పూర్తయిన ప్రారంభించకపోవడంతో సబ్ రోడ్ ద్వారా వెళ్లాల్సి వస్తుంది ఆ రోడ్డు మొత్తం గుంతల మయంగా మారిందని వాహనదారులకు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు నిజామాబాద్ నుండి హైదరాబాద్ వైపు వెళ్లే దారి ప్రారంభించాలని కోరారు వెంటనే నేషనల్ హైవే అథారిటీ అధికారులు వెంటనే స్పందించి బ్రిడ్జి ప్రారంభించాలని వాహన దారులు కోరుతున్నారు





# కమలం వైపు అడుగులు..

**బీజేపీలోకి టీఆర్ఎస్, కాంగ్రెస్ నేతలు**

**బూత్ అధ్యక్షుడు దామరంచ దయాకర్ రెడ్డి**

**గజ్వేల్, జనవరి 10 (ప్రజాస్వరం):** సిద్దిపేట జిల్లా గజ్వేల్ 12 వ వార్ ఏటీగడ కిష్టాపూర్ ఆర్ అండ్ ఆర్ కాలనీ టీఆర్ఎస్,కాంగ్రెస్ నేతలు కిష్టాపూర్బూత్ అధ్యక్షుడు దామరంచ దయాకర్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడు భైరి శంకర్ ముదిరాజ్ మాజీ మున్సిపల్ చైర్మన్ గాడిపల్లి భాస్కర్ గజ్వేల్ పట్టణ అధ్యక్షుడు దేవులపల్లి మనోహర్ యాదవ్ ,నర్సింహ ముదిరాజ్ ,సమక్షంలో బీజేపీ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి బీజేపీ పార్టీతోనే సాధ్యమని ప్రజలు బీజేపీ వైపు చూస్తున్నారని అన్నారు రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ కౌన్సిలర్ గెలుపు కోసం కృషి చేయాలని అన్నారు దయాకర్ రెడ్డి సమక్షంలో పార్టీలో చేరిన వారిలో దూలం రవి బాలకిషన్ చారి వట్టెం వందన్ లింగని శ్రీకాంత్ గడ్డమీది చందు నాగని శేఖర్ కొమ్ము చందు లింగని ఉదయ్ పెద్దమాతరి రజినీకాంత్ నాగని శ్రీకాంత్ నాగని శేఖర్ నాగని ప్రశాంత్ బిజెపి పార్టీ లో చేరారు ఈ సమావేశంలో బీజేపీ సీనియర్ నాయకులు వెంకట్ రెడ్డి,బింగి లక్ష్మీనారాయణ మంద వెంకటేష్,కర్ణాకర్ రెడ్డి,గుళ్ల వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు



# కాంగ్రెస్ లో చేరిన సర్పంచ్

సాయిపేట (ప్రజాస్వరం):మండలంలోని చెట్లతిమ్మాయిపల్లి నడిమి తండా సర్పంచ్ కేతవత్ రాములు శుక్రవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. నియోజకవర్గ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి ఆయనకు పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారని, హస్తం పార్టీతోనే గ్రామాల్లో సమగ్ర అభివృద్ధి సాధ్యమని రాజిరెడ్డి ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# గుమ్మడిదలలో క్రీడా పోటీలు ప్రారంభించిన ఎమ్మెల్యే జిఎంఆర్

**గుమ్మడిదల, జనవరి 10(ప్రజా స్వరం)**
సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం గుమ్మడిదల మున్సిపల్ కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల ఆవరణలో సిజిఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఓపెన్ టు ఆల్ కబడ్డీ & వాలీబాల్ క్రీడా పోటీలను శనివారం ఉదయం లాంచనంగా ప్రారంభించిన పటాన్చెరు శాసన సభ్యులు శ్రీగూడెం మహిపాల్ రెడి గారు. నేటి తరం విద్యార్థి, యువతలో క్రీడలపై ఆసక్తి పెంపొందించేలా క్రీడా కార్యక్రమాలు రూపొందించడం పట్ల నిర్వాహకులను అభినందించారు. క్రీడల ద్వారా మానసిక ఉల్లాసం, శారీరక ధారుఢ్యత, ఆత్మవిశ్వాసం లభిస్తుందని తెలిపారు. అనంతరం గ్రామంలో గల స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. హాజరైన గుమ్మడిదల మాజీ జెడ్పిటిసి కుమార్ గౌడ్, మాజీ ఎంపీపీ విజయభాస్కర్ రెడి, సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ గోవర్ధన్ రెడి, శ్రీనివాస్ రెడి, సీఐ రమణారెడి, షేక్ హుస్సేన్, మాజీ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# అక్షర స్కూల్లో భోగి వేడుకలు

**తూప్రాన్ జనవరి 10 ప్రజాస్వరం పూర్ణ రాజ్ గౌడ్ ప్రతినిధి**
తూప్రాన్ పట్టణంలోని అక్షర పాఠశాలలో సంక్రాంతి సందర్భంగా విద్యార్థిని విద్యార్థులచే భోగి మంటలు నిర్వహించారు సంక్రాంతి వేడుకలకు ఆహ్వానం పలుకుతున్నట్లుగా ....రంగుల రంగవల్లులు పలు రంగుల్లో మెరిసి తుండగా...హరిదాసులు,బుడబుక్కల వాళ్ళు,సాంప్రదాయ వస్త్రధారణలో విద్యార్థుల నృత్యాలు వెరసి అక్షర పాఠశాల ప్రాంగణం సంక్రాంతి సందళ్లతో అలరించింది. చిన్నారులకు భోగిపళ్లు పోసే కార్యక్రమంలో పాల్గొన్న చైర్ పర్సన్ ఉష రాంజనేయులు విద్యార్థులకు ఆశీర్వదించారు. గోదాదేవి,రంగన నిలిచింది.పండుగ సంస్కృతి సంప్రదాయాలను ఉపాధ్యాయురాలు రమాదేవి వివరించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ రామాంజనేయులు మాట్లాడుతూ.. సంక్రాంతి పండుగ తెలుగు లోగిళ్లలో వెలుగులు నింపాలని ఆకాంక్షించారు.సంక్రాంతి పండగ శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు ప్రిన్సిపాల్ మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.





# యంఎచ్ఆర్ టిషర్ట్సలతో జన్మదిన వేడుకలు

**తూప్రాన్ జనవరి 10 (ప్రజా స్వరం )**
పూర్ణ రాజు గౌడ్ ప్రతినిధి మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు జన్మదిన సందర్భంగా తూప్రాన్ మండల మాజీ ఎంపీపీ గడ్డి స్వప్న వెంకటేష్ ఘన్పూర్ సర్పంచ్ సబ్బాని వెంకటేష్ కాంగ్రెస్ యువ నాయకులు MHR యువసేన ఆధ్వర్యంలో టి షర్ట్స్ ధరించిప్రత్యేక ఆకర్షణ గా నిల్చారు తూప్రాన్ మనోహరబాద్ నుండి మెదక్ లో జరిగే మైనంపల్లి హన్మంత్ రావు జన్మదిన వేడుకలకు భారీగా తరలివెళ్లారు

# సైన్స్ ఫెయిర్ లో జాతీయ స్థాయికి ఎంపికైన గీత స్కూల్ విద్యార్థిని

**తూప్రాన్ జనవరి 10 (ప్రజాస్వరం) పూర్ణ రాజు గౌడ్ ప్రతినిధి**
మెదక్ జిల్లా తూప్రాన్ పట్టణానికి చెందిన గీత స్కూల్ 9వ తరగతి విద్యార్థిని మహతి రాష్ట్ర స్థాయిలో మొదటి స్థానం గెలుచుకొని జాతీయ స్థాయికి



ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపల్ రాజేశ్వర్ తెలిపారు ఎంపిక పట్ల విద్యార్థి మహా తిని అభినందించారు కరీంనగర్ లో జరిగిన కల్చర్ ప్రోగ్రాం కార్యక్రమంలో ఎమ్మెల్సీ డాక్టర్ అంజిరెడ్డి చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకున్నారు గీత స్కూల్లో విద్యార్థులను ఏ రంగంలో నైతే ప్రతిభ కనబరుస్తారో ఆ రంగంలో వారిని తీర్చిదిద్దడానికి ఉపాధ్యాయ బృందం వారిని ప్రోత్సహిస్తుంది అని పాఠశాల డైరెక్టర్ రామాంజనేయులు ఉష లు తెలిపారు



# రోడ్డు పనులు చేపట్టిన.... సర్పంచ్ యాదమ్మ

**తూప్రాన్ జనవరి 10 (ప్రజాస్వరం) పూర్ణ రాజు గౌడ్ ప్రతినిధి** తూప్రాన్ మండలం మండలం గుండ్రెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ దోమలపల్లి యాదమ్మ గత సంవత్సరం భారీ వర్షాలు కురిండంతో ఆబోతోపల్లి సమీపంలో హర్టీ వాగు పై ఉన్న బ్రిడ్జ్ కొట్టుకుపోయింది . నాటి నుండి నేటి వరకు గౌడి గూడెం, గుండ్రెడ్డిపల్లి గ్రామస్తుల, వ్యవసాయదారుల రాకపోకలకు నిలిచిపోయాయి . ఈ పరిస్థితి దృష్ట్యా గుండ్రెడ్డిపల్లి కాంగ్రెస్ సర్పంచ్ దోమలపల్లి యాదమ్మ కృష్ణలకు వినతి మేరకు తాత్కాలిక నిధులు మంజూరు చేయడం జరిగింది. దీంతో తక్షణమే కాంగ్రెస్ నాయకులు దోమలపల్లి కృష్ణ జెసిబి సహాయంతో మరమ్మత్తు పనులను చేపట్టారు మళ్లీ వర్షాలు కురిస్తే కొట్టుకుపోయే అవకాశం ఉంది కావున వెంటనే ప్రభుత్వం నిధులు మంజూరు చేసి శాశ్వత పరిష్కారం చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు గౌడుగూడెం మల్కాపూర్ గుండ్రెడ్డిపల్లి కోనాయిపల్లి వెళ్తుందని వెంటనే బ్రిడ్జ్ నిర్మాణం చేసి శాశ్వత పరిష్కారం చేయాలని ఈ కార్యక్రమంలో తూప్రాన్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు భాస్కర్ రెడ్డి కొత్తపల్లి నర్సింగ్ రావు కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు